షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 11 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## సిరియాలో ప్రతీకార హత్యలు.. ఎక్కడ చూసినా శవాలే..!




- ★ సిరియాలో దాడులు తీవ్రతరం
- ★ గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు
- ★ మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారు
- ★ మార్చి 6 నుంచి 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడి

## పన్నులు తగ్గించాలని కోరవద్దు




- ★ జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దు
- ★ పన్నులు తగ్గించడం వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదు
- ★ ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత - కేంద్రమంత్రి గడ్కరీ

## క్రమ పద్ధతిలో రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం




- జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- రూ.4వేల 500కోట్లు పెట్టి దిగిపోయారు
- అశోక్ లేల్యాండ్ సంస్థ వాహనాల బాడీబిల్డింగ్
- తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న లోకేశ్
- చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా వెయ్యికోట్ల ఆదా
- రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే - చంద్రబాబు కాదు
- వీసీల నియామకాల్లోనూ కట్టుదిట్టమైన చర్యలు
- మొదటిసారి ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ తరగతులు అవసరం

## అమరావతిలో 13 సంస్థలకు

# భూ కేటాయింపులు రద్దు

- భూ కేటాయింపులు రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పాం
- మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో భేటీ
- అమరావతికి లక్షల కోట్లు అవసరం లేదు
- రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు



ఏపీ రాజధాని అమరావతి లో 13 సంస్థలకు బిగ్ షాక్ తగిలింది. భూ కేటాయింపులు రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో భేటీ అయిన ఈ కమిటీ.. రాజధానిలో పలు సంస్థలకు కేటాయించిన భూములపై సుదీర్ఘంగా చర్చించింది.అనంతరం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలో గతంలో131 సంస్థలకు భూములు కేటాయించామని మంత్రి తెలిపారు.మొత్తం 44 సంస్థలకు 2014-19 సమయంలో భూములు కేటాయించినట్లు తెలిపింది. అయితే వీటిలో 31 సంస్థలకు - వివరాలు 2 లో

## ప్రణయ్ కేసులో ఒకరికి ఉరి.. ఆరుగురికి జీవితఖైదు

- ప్రణయ్ హత్య కేసులో నల్గొండ
- ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు
- ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధింపు
- మిగిలిన నిందితులకు జీవిత ఖైదు
- 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ
- ప్రణయ్ హత్య కేసులో ఏ1గా ఉన్న నిందితుడు మారుతీరావు 2020లో ఆత్మహత్య
- న్యాయస్థానం తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలి




## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి




- ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు
- కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశా
- రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు నేను తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చా

## 39 సార్లు కాకుంటే 99 సార్లైనా పోతాం తప్పేంటి?

- బీఆర్ఎస్, బీజేపీపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- కేంద్రమంత్రులు హైదరాబాద్‌కు వచ్చి సమీక్షలు పెడితే కిషన్‌రెడ్డి ఎందుకు రాలేదు
- కేసీఆర్ బాధపడతాడని రాలేదా అని నిలదీత
- కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం
- అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి
- కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా
- పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం రాష్ట్రానికి పనికొచ్చే అంశాలను ప్రస్తావించాలని మీడియా ప్రతినిధులకు సూచించారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి అనేక అంశాలను మీడియాతో పంచుకున్నారు.

**అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి :** బడ్జెట్‌లో ప్రాజెక్టులకు కేటాయించే నిధులు పరిమితంగానే ఉంటాయన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని స్పష్టం చేశారు. మెట్రో తానే తెచ్చానన్న కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు వివరించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటెల రాజేంద్రనేకదా అని ఎదురు ప్రశ్నించారు. - వివరాలు 2 లో

## పాలన చేతగాక ప్రకృతి మీద కూడా నిందలా?




- సర్కారు నిర్లక్ష్యంతోనే ఎండుతున్న పంటలు
- ప్రకృతి వైపరీత్యం కాదు.. ప్రభుత్వ వైఫల్యం
- కేసీఆర్ ఇచ్చిన నీళ్లు రేవంత్ రాంగనే మాయమా?
- వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండినయ్
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

## మొదటిపేజీ తరువాయి

# పన్నులు తగ్గించాలని కోరవద్దు



జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.

**జాతీయ విద్యా విధానంపై ఆందోళన.. లోక్‌సభలో డీఎంకే – భాజపా**

ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# క్రమ పద్ధతిలో రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం



ఉపాధ్యాయ సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరించామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్? వెల్లడించారు. అంగన్వాడీలకు సంబంధించిన పులు సమస్యలు పరిష్కరించామన్నారు. ఈ నెల 19న అశోక్ లేల్యాండ్ సంస్థ వాహనాల బాడీబిల్డింగ్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొంటున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రానికి పెట్టుబడులు ఓ క్రమపద్ధతిలో ఒక్కొక్కటిగా తెస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టినవాళ్లకు ఇవ్వాల్సిన రాయితీల్లో 50శాతం వాటా అడిగారని కొందరు పారిశ్రామికవేత్తలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇక అలాంటి పరిస్థితులు ఉండవని వారికి హామీ ఇచ్చి ఒప్పిస్తున్నామని లోకేశ్? స్పష్టం చేశారు.

**రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే – చంద్రబాబు కాదు : మంత్రి లోకేశ్**

జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4వేల500కోట్లు పెట్టి దిగిపోయారని ధ్వజమెత్తారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా వెయ్యికోట్ల ఆదా చేశామన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్?లోనూ నాణ్యత పెంచామని లోకేశ్? తెలిపారు. వీసీల నియామకాల్లోనూ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. మొదటిసారి గెలుపొందిన ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ తరగతులు కూడా అవసరం అని లోకేశ్ అభిప్రాయపడ్డారు. కొందరికి ప్రజలకు ఏం చేయాలి, క్యాడర్‌తో ఎలా ఉండాలో తెలియట్లేదు కాబట్టి పార్టీ పరంగా ఓ సెషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు చెప్తే వినేవారే ఉన్నారని లోకేశ్ అన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగానామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి



ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు.ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు."నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు నేను తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే

# సిరియాలో ప్రతీకార హత్యలు.. ఎక్కడ చూసినా శవాలే..!



మొదటిపేజీ తరువాయి

సిరియాలో అంతర్యుద్ధం తీవ్ర స్థాయిలో జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు చోటుచేసు కొన్నాయి. చాలా ప్రాంతాల్లోని మైనార్టీలైన అలావైట్లను అణచివేసే దిశగా ఈ దాడులు జరుగుతున్నాయి. గురువారం అసద్ మద్దతుదారులపై హెచ్‌టీఎస్ ప్రభుత్వానికి అనుకూల సాయుధులు దాడులు చేయడంతో ఘర్షణలు మొదలయ్యాయి.ఈ క్రమంలో అసద్ మద్దతుదారులను వెతికి మరీ చంపుతున్నట్లు ఓ బాధితుడు వెల్లడించాడు. వీధుల్లో శవాలు పడి ఉన్నాయని.. మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బనియాస్ అనే ప్రాంతంలో రోహిబ్ కమేల్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి బాత్రూమ్‌లో దాక్కొని ప్రాణాలు కాపాడుకొన్నాడు. ఈ విషయాన్ని అతడే వెల్లడించాడు. "మా పొరుగు వారిపై సాయుధ మిలిటెంట్లు దాడులు చేస్తుండటంతో.. మేము లైట్లు ఆర్పేసి.. దాక్కొన్నాము. వీధుల్లో మృతదేహాలున్నాయి. ఈ పిల్లలు ఏం తప్పు చేశారు. అసద్ పాలన అంతం కావడానికి వీరు కూడా మద్దతు పలికారు" అని వెల్లడించాడు. ఇంటిలోకి సాయుధులు చొచ్చుకొచ్చి తన ఇద్దరు సోదరులు, అల్లుడిని హత్య. వాస్తవానికి అతడు అలావైట్ వర్గానికి చెందినా.. సుదీర్ఘకాలంగా అసద్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాడు. దాదాపు పదేళ్లు జైల్లో గడిపాడు.ఇక రేవు నగరమైన లటాకియాలో పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ ప్రభుత్వ సాంస్కృతిక కేంద్రం అధిపతి యాసిర్ సబౌహ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతడి ఇంటి ఎదుటే మృతదేహాన్ని పడేశారు. ఈ తీర ప్రాంత నగరంలో అలావైట్లు అత్యధికంగా ఉంటారు. ప్రస్తుతం అక్కడే అత్యధిక హింస చోటుచేసుకుంటోంది. మొత్తంగా మార్చి 6 నుంచి ఈ హింసలో 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. మరోవైపు దేశంలో తాజాగా చెలరేగిన హింసపై దర్యాప్తు చేస్తామని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్‌షారా ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అదే సమయంలో అసద్ వర్గానికి చెందినవారు, విదేశీ శక్తుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ప్రస్తుతం తాము సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నామన్నారు. సరికొత్త ముప్పును తాము ఎదుర్కొంటున్నామన్నారు. తమ దేశాన్ని అంతర్యుద్ధం దిశగా లాగుతున్నారన్నారు. సిరియాలో అలావైట్లు మతపరమైన మైనారిటీలు.. దేశ జనాభాలో వారు 12శాతం ఉంటారు. వారి మూలాలు షియా ముస్లింలలో ఉన్నాయి. అయితే వారి విశ్వాసాలు, పద్ధతులు భిన్నంగా ఉంటాయి. చారిత్రకంగా చూస్తే అలావైట్లు.. సిరియా తీర ప్రాంతంలో ఉంటారు. అదీ లటాకియా, టార్టస్‌లలో అధికంగా ఉంటారు. సిరియాను ఐదు దశాబ్దాలపాటు పాలించిన అసద్ కుటుంబం అలావైట్ల వర్గానికి చెందినదే. గత డిసెంబరు వరకు వారిదే ఆధిపత్యం. అసద్ పాలనలో అలావైట్లు కీలక స్థానాల్లో కొనసాగారు. సైన్యంలో,

# ప్రణయ్ కేసులో ఒకరికి ఉరి.. ఆరుగురికి జీవితఖైదు




మొదటిపేజీ తరువాయి

ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2 అయిన సుభాష్ శర్మకు న్యాయస్థానం మరణ శిక్ష విధించింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు ఖరారు చేసింది. తన కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు అనే వ్యక్తి 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో యువకుడు ప్రణయ్‌ను హత్య చేయించాడు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ పూర్తి చేసి, 8 మందిని నిందితులుగా పేర్కొంటూ న్యాయస్థానంలో 2019లో ఛార్జిషీట్ దాఖలు చేశారు. 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ సాగగా, ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సంచలన తీర్పును వెలువరించిన కోర్టు : ప్రణయ్ హత్య కేసులో ఏ1గా ఉన్న నిందితుడు మారుతీరావు 2020లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ కేసులో ఏ2 సుభాష్ కుమార్ శర్మ, ఏ3 అస్గర్‌అలీ, ఏ4 బారీ, ఏ5 కరీం, ఏ6 శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాంలు మిగిలిన నిందితులుగా ఉన్నారు. వీరిలో సుభాష్ శర్మకు బెయిల్ రాకపోవడంతో జైల్లోనే ఉండగా, అస్గర్ అలీ వేరే కేసులో జైలులో ఉన్నాడు. మిగిలిన వారందరూ బెయిల్ మీద బయటకు వచ్చారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని, తమపై ఆధారపడిన తల్లిదండ్రులు, పిల్లల కోసం శిక్ష తగ్గించాలని నిందితులు న్యాయస్థానాన్ని వేడుకున్నారు. తనకు ఈ కేసుతో సంబంధం లేదని అమృత బాబాయ్ శ్రవణ్ కుమార్ అన్నారు. ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నందున దయచూపాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వారందరికీ ఈ తీర్పు గుణపాఠం కావాలి : ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు నేపథ్యంలో ప్రణయ్ తండ్రి పెరుమాల బాలస్వామి స్పందించారు. తన కుమారుని పరువు హత్యపై నల్గొండలో ఈరోజు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలని అన్నారు. న్యాయం కోసం జస్టిస్ ఫర్ ప్రణయ్ అంటూ పోరాటం చేశామని అన్నారు. ఈ హత్య తర్వాత చాలా పరువు హత్యలు జరిగాయని వారందరికీ ఈ తీర్పు గుణపాఠం కలగాలని బాలస్వామి అన్నారు.'మేము ప్రణయ్ హత్య ద్వారా చాలా కోల్పోయాం. అమృతకు భర్త లేడు. నాకు కొడుకు లేడు. నా మనువడికి నాన్న లేడు' అని ప్రణయ్ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష పడిందని ఈ క్రమంలో వారి కుటుంబాలు కూడా బాధపడుతుంటాయని, తనకు ఎవరిపై కోపం లేదన్నారు. వారు కూడా ఈ రకమైన హత్యలకు పాల్పడడం విచారకరమని ప్రణయ్ తండ్రి అన్నారు. ఇలాంటి విషయాల్లో ఏదైనా ఉంటే చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ తీర్పుతో పరువు హత్యలు ఆగిపోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదీ జరిగింది : మారుతీరావు కుమార్తె అమృతను ప్రణయ్ అనే యువకుడు 2018 జనవరిలో హైదరాబాద్‌లో ప్రేమపెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహంతో రెండు కుటుంబాల మధ్య విభేధాలు వచ్చాయి. దీంతో ఇరు కుటుంబాలు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలోనే తాను ప్రణయ్‌తోనే ఉంటానని పోలీసుల సమక్షంలో అమృత తేల్చిచెప్పింది. 2018 సెప్టెంబరు 14న వైద్య పరీక్షల కోసం భర్త ప్రణయ్?, అత్త ప్రేమలతతో కలిసి అమృత ఆస్పత్రికి వెళ్లింది. హాస్పిటల్? నుంచి తిరిగి వెళ్తుండగా

# పాలన చేతగాక ప్రకృతి మీద కూడా నిందలా ?

మొదటిపేజీ తరువాయి

రూపాయి కూడా ఇవ్వకుండానే మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలిచ్చినట్టు చెప్పి మహిళలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేసిండ్రు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో పరేడ్ గ్రౌండ్ సాక్షిగా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్పిండ్రు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకుంటలేరు.బీఆర్ఎస్ ప్రభుత్వం సూల్ యూనిఫాంల కుట్టుకూలి రూ.50 ఇస్తే రూ.75కు పెంచినట్టు రేవంత్‌రెడ్డి మరో అబద్ధం చెప్పిండ్రు. యూనిఫామ్స్ కుట్టే బాధ్యత మహిళా సంఘాలిచ్చినట్టు డబ్బా కొడుతున్నరు. అనేక మంది అధికారులను, మహిళా సంఘాలను అడిగిన. కేసీఆర్ సర్కారు ఇచ్చినట్టు రూ.50 మాత్రమే ఇచ్చిండ్రని చెప్పిండ్రు. రూ.75 ఇచ్చింది నిజమైతే ఏ ఊరిలో ఇచ్చిండ్రో చూపించు!ఎండల వల్ల పంటలు ఎండుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు భగ్గుమన్నారు. పాలన చేతగాక ప్రకృతి మీద కూడా రేవంత్‌రెడ్డి నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. 'ఎండలకు పంటలు ఎండుతున్నయట! కేసీఆర్ ఉన్నప్పుడు ఎండలు లేవా? ఎండలు ముందు పుట్టినయా? రేవంత్ ముందు పుట్టిండా?' అని ఎద్దేవాచేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, రేవంత్ తెచ్చిన కరువని మండిపడ్డారు. 'ఒకవైపు ఏపీ మొత్తం నీళ్లు తీస్కపోయింది. దేవాదులలో కావల్సినన్ని నీళ్లున్నయి. మోటర్లు ఆన్ చేయలేదు. వరంగల్ జిల్లాల్లో లక్ష ఎకరాల్లో పంట ఎండిపోతున్నది. రూ.7 కోట్ల బిల్లులు ఇవ్వలేదని దేవాదుల వద్ద కార్మికులు సమ్మె చేసిండ్రు. 32 రోజులు మోటర్లు ఆన్ చేయలేదు. నీళ్లన్నీ కిందికి పోయినయి. కేసీఆర్ హయాంలో నీళ్లు రాంగనే మోటర్లు వేసేవారు. కాంగ్రెస్ సర్కారు కమీషన్లు కుదరక రూ.7 కోట్ల బిల్లు ఇవ్వలేదు. కేసీఆర్ హయాంలో ఎండాకాలంలో చెరువులు మత్తళ్లు దుంకేవి. కాల్వలు నీళ్లతో కళకళలాడేవి. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, రేవంత్ వైఫల్యం. బేలగా మాట్లాడి తప్పించుకోలేరు' అంటూ నిప్పులు చెరిగారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.10 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. తెలంగాణభవన్‌లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్‌తో కలిసి హరీశ్ మీడియాతో మాట్లాడారు.

**రేవంత్ తరహాలోనే భట్టి :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం సీఎం రేవంత్‌రెడ్డి తరహా అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీశ్ విమర్శించారు. 'భట్టి గారంటే నాకు గౌరవం. రాజకీయాల్లో కొద్దో గొప్పో విలువలు కలిగిన నాయకుడనే పేరుంది. రేవంత్‌రెడ్డి దుష్ట సావాసంతో ఇప్పుడు భట్టి కూడా చెడిపోయారు. బాడీ షేమింగ్ చేయడం, అబద్ధాలు మాట్లాడటంలో రేవంత్‌తో పోటీ పడుతున్నరు.' అని అన్నారు.

**రేవంత్‌రెడ్డిదే పైశాచికానందం! :** 'పైశాచికానందం ఎవరిది రేవంత్‌రెడ్డీ?' అని హరీశ్ నిలదీశారు. 'హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టించి.. లగచర్ల గిరిజన రైతులకు బేడీలు వేసి.. ఆశా వర్కర్లను పోలీసులతో కొట్టించి.. పేరు మర్చిపోయిండని అల్లు అర్జున్‌ను అరెస్టు చేయించి.. నిరుద్యోగుల వీపులు పగలగొట్టించి.. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యకు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా పైశాచికానందం పొందింది నువ్వు. అధికారంతో కండ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నవ్' అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**కేసీఆర్ ముందుచూపుతోనే ఖమ్మం సస్యశ్యామలం :** కేసీఆర్ ముందుచూపుతోనే గోదావరి జలాలు సాగర్ ఎడమ కాల్వలో తాజాగా కలిశాయని, ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతున్నదని హరీశ్ చెప్పారు. 'కృష్ణా నది జలాలను ఏపీ తరలిస్తే, నేడు ఖమ్మం ప్రజలకు సీతారామ సాగర్ వరమైంది. కృష్ణా, గోదావరి సంగమం ఈ రోజు కేసీఆర్ వల్ల సాధ్యమైంది. ఖమ్మం రైతాంగానికి నీరు సరఫరా అవుతున్నది' అని పేర్కొన్నారు.

**మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలిచ్చినం :** బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలిచ్చినట్టు హరీశ్ స్పష్టంచేశారు. ఒక 2022–23లోనే రూ.13 వేల కోట్లు ఇచ్చినట్టు చెప్పారు. 'మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పటి కాంగ్రెస్ రూ. 2 నుంచి 3 వేల కోట్లు మాత్రమే ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం సెర్ప్, మెప్మా, స్త్రీనిధి ద్వారా మొత్తం లక్ష కోట్ల రుణాలిచ్చినం. మీకు చేతనైతే రూ.2 లక్షల కోట్ల రుణాలివ్వండి. అంతేకాని అడిగేవారు లేరనుకొని ఏది పడితే అది మాట్లాడితే కుదరదు. నేను చెప్పింది తప్పయితే అసెంబ్లీలో చర్చ పెట్టు. ఏ ఏడాది ఎంత ఇచ్చినమో లెకలతో సహా చెప్తా. నేను ఆర్థిక మంత్రిగా పని చేసిన. పచ్చి అబద్ధం మాట్లాడుతున్నవు.. ఇదేం చిల్లర రాజకీయం?' అని హరీశ్ నిప్పులు చెరిగారు.

# 39 సార్లు కాకుంటే 99 సార్లైనా పోతాం తప్పేంటి?

భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నప్పుడు కేంద్ర అధికారులుకానీ, మంత్రులుకానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి చర్చించాలి కదా అని నిలదీశారు. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కూడా ఎందుకు కిషన్ రెడ్డి హాజరు కావడంలేదని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్ బాధపడతాడనే కిషన్ రెడ్డి రాలేదా ? అని నిలదీశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధినే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

**కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా :** తాము కులగణన చేసినందునే ఇతర పార్టీలు సైతం సామాజిక సమతుల్యత పాటించాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. తాము 39 సార్లు కాకుంటే 99 సార్లు పోతాం ఢిల్లీకి పోతాం తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఢిల్లీలో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్?పై విమర్శలు చేయడానికి ప్రత్యేక హోదా ఎందుకని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయిలో తాను సరిపోనా అని నిలదీశారు. తాను పీసీసీ అధ్యక్షుడుగా కేసీఆర్?ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చానని స్పష్టం చేశారు.

**ఏపీతో సమస్య వచ్చేది కాదు :** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7.11 లక్షల కోట్లు మొత్తానికి నెలకు రూ.6500 కోట్లు అప్పులు కడుతున్నామన్నారు. రెండో పంట సాగు అంచనాకు మించి 55లక్షల హెక్టర్లలో సాగు అయ్యినట్లు వివరించిన సీఎం అందుకే అక్కడక్కడ నీటి కొరత ఏర్పడిందన్నారు. మేడిగడ్డ నీరు లేకుండానే అత్యధికంగా పంట సాగు చేసామన్న ఆయన తాను చెప్పేది అంతా అధికారిక లెక్కనేనని వివరణ ఇచ్చారు. పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదని వ్యాఖ్యానించారు.మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవమే కానీ బీజేపీ నాయకుడిలా ఆయన మాట్లాడితే ఎలా అని నిలదీశారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఇప్పటి ఎస్సీ వర్గీకరణ వర్తించదని, ఏదైనా చెయ్యాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని వివరించారు. తాను

# అమరావతిలో 13 సంస్థలకు భూ కేటాయింపులు రద్దు



భూ కేటాయింపులను కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. మరో 13 సంస్థలకు మాత్రం కేటాయించిన భూములను రద్దు చేస్తున్నట్లు సబ్ కమిటీ పేర్కొంది. రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు.భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో నిర్మాణాలు చేపట్టాలని ఆసక్తి ఉన్న ప్రతి కంపెనీకి భూములు కేటాయిస్తామని చెప్పారు. అయితే గతంలో కంపెనీలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ ప్రారంభించని కారణంగా 13 సంస్థలకు కేటాయించిన భూములను రద్దు చేస్తున్నామన్నారు. అమరావతికి లక్షల కోట్లు అవసరం లేదని, సీఆర్డీఏ అభివృద్ధి చేసిన ప్లాట్లు విక్రయించి రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడి రాజధానిని పక్కన పడేసిందని నారాయణ విమర్శించారు. అనేక న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి 8 నెలల కాలం పట్టిందన్నారు.48 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచి ఇప్పటికే ఎంపిక చేసామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాత ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయి.ఎన్నికల కోడ్ ఉండటంతో టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందన్నారు. భూముల కేటాయింపులో గతంలో ఉన్న పాలసీనే కొనసాగిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు.మరో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని తెలిపారు.భూముల అమ్మకాలతో మాత్రమే అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ఖజానాపై భారం లేకుండా సీఎం చంద్రబాబు మంచి మోడల్ డిజైన్ చేసారన్నారు. గతంలో జగన్ లక్ష కోట్లు కావాలన్నారు..కానీ లక్ష కోట్లు పెట్టకుండానే రాజధాని నిర్మిస్తున్నామని తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 10)
26వ వేలం కేంద్రంలో సోమవారం పొగాకు కొనుగోలు ప్రారంభించారు. పొగాకు వేలాన్ని పరిశీలించిన సెక్రటరీ దివి వేణుగోపాల్, వేలం నిర్వహణ అధికారి మేడా కిరణ్ వేలం కేంద్రంలో కిలో పొగాకు ధర 280 రూపాయలు పలికింది.
ఈ వేలం కేంద్రానికి మండలంలోని తిమ్మపాలెం గ్రామం నుంచి 18 బెల్లు వేలానికి వచ్చాయి. వాటిలో 18 బెల్లు కొనుగోలు చేశారు. (తరువాయి 4లో...)

# నిధుల స్వాహాకు ప్రయత్నిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)
ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి కూలీలు చేసిన వందుర కుంట, చెక్ డ్యాంలలో వాటర్ షెడ్ పనులు నామ మాత్రంగా చేసి నిధుల స్వాహాకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రకాశం జిల్లా, పెదచెర్లోపల్లి మండలం, పెదచెర్లోపల్లి పంచాయితీలోని కొత్తపల్లి, పాతపల్లి, బుడ్డారెడ్డిపల్లి ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలు సోమవారం కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. ఒంగోలులోని గ్రీవెన్స్‌లో వీరపనేని బాల చెన్నయ్య కలెక్టర్‌కు అర్జీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పెదచెర్లోపల్లి గ్రామ పంచాయితీలోని పాత పల్లి, కొత్తపల్లి, బుడ్డారెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో ఉపాధి కూలీలు ఎక్కువగా ఉన్నారు. ఈ 3 గ్రామాల ఉపాది కూలీలకు వందుర చెక్ డ్యామ్ వద్ద ఉపాధి పనులు చేస్తున్నాం. ప్రతి ఏడాది ఉపాధి పథకం నియమ నిబంధనల మేరకు ఉపాధి సుమారు 750 మంది ఉపాది కూలీలు ప్రతి సంవత్సరం వందుర చెక్ డ్యామ్, కుంట వాగులో వేసవి కాలంలో ఉపాధి పనులు చేస్తుంటాము. అయితే ఇటీవల వాటర్ షెడ్ పేరుతో ఉపాధి కూలీలు చేసిన పనులనే జేసీబీతో సరిచేసి వాటర్ షెడ్ పథకం ద్వారా లక్షల రూపాయల బిల్లులు చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. యంత్రాల ద్వారా చేస్తున్న వాటర్ షెడ్ పనులను ఉపాధి కూలీలమైన మేము అడ్డుకున్నా పనులు చేస్తూనే వున్నారు. వాటర్ షెడ్ అధికారులు, కొత్తపల్లికి చెందిన మన్నం రమణయ్య కనిగిరిలో నివాసం వుండే రిటైర్డ్ హెడ్ మాస్టర్ గోగడ రత్తయ్యలు వాటర్ షెడ్ అధికారులతో కుమ్మక్కై వాటర్ షెడ్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. వాటర్ షెడ్ పనులను ఉపాధి కూలీలమైన మేము అడ్డుకున్నాము. వర్షపు నీరు వేగంగా ప్రవహించే వాగు ప్రాంతంలో వాటర్ షెడ్ నిధులతో కుంటలు నిర్మించమని మేము కోరినా పట్టించుకోలేదు. గతంలో సగంపై గా కుంట ఉన్న వందుర వాగు చెక్ డ్యామ్, కుంటలో పాత పనులను కొత్త పనులుగా చూపి నీటి యాజమాన్య సంస్థ నిధులను స్వాహా చేసేందుకు వాటర్ షెడ్ అధికారులు, మన్నం రమణయ్య, గోగడ రత్తయ్యలు ప్రయత్నిస్తున్నారు. వర్షపు నీరు వేగంగా వచ్చే వాగులకు కుంటలు, చెక్ డ్యామ్ లు నూతనతంగా నిర్మించి నీటి యాజమాన్య సంస్థ నిధులు దుర్వినియోగం కాకుండా వుండేందుకు వాటర్ షెడ్ పనుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు అర్జీ ద్వారా కోరారు.



## కలియుగదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల దంపతులు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 10)
కలియుగ దైవం, తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మిలు విఐపి బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. తొలుత తిరుపతిలో ఉన్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెంట హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త టీ రామ్ గోపాల్‌రెడ్డి సతీమణి మాధురి, కుమార్తెలు హర్ష, వర్షా, తదితరులు ఉన్నారు.





# దాహం కేకలు

తాగునీటి కోసం తల్లడిల్లుతున్న గ్రామ ప్రజలు
నీటి కోసం రోడ్డెక్కి ఆందోళనలు
ట్యాంకర్లతో సరపర నిలిపివేతతో ఇక్కట్లు
ఎస్సీ పాలెంలో ఉన్న బోర్లు అడుగంటిన వైనం
అధికారులకు చెప్పిన పట్టించుకోని వైనం
తీవ్రస్థాయిలో హైవే రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా
పది రోజుల నుంచి మహిళలు నీటి 4





## తెప్పోత్సవానికి సిద్ధమవుతున్న కోనేరు పనులను పరిశీలించిన ఎస్ఐ వి వేమన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 10)
పొదిలి పట్టణంలో తొలి సారిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రోత్సాహంతో ఆయన సూచనల మేరకు శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య పొదిలి కోనేరులో తెప్పోత్సవం నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 13వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం నిర్వహించేందుకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కోనేరులో 4



# ఘనంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 10)
పొదిలి పట్టణంలోని రథం రోడ్డులోని వాసవి కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా తల్లితండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, శ్రేయోభిలాషుల నడుమ ప్రారంభించారు. తొలుత స్కూల్ భవనాన్ని పాఠశాల కరస్పాండెంట్ యు శ్రీనివాసరావు దంపతులు వి లక్ష్మి, ముఖ్య అతిథులు పొదిలి ఎంఈఓ1, 2 ఎం శ్రీనివాసులు, పి నాగలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌లు హాజరై రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో మంచి విద్యను గత కొన్ని సంవత్సరాలుగా అందజేస్తున్న మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ యు శ్రీనివాసరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ఆలపించిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఘనంగా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్

















# తెప్పోత్సవానికి సిద్ధమవుతున్న కోనేరు పనులను పరిశీలించిన ఎస్ఐ వి వేమన

జరుగుతున్న పనులను సోమవారం రాత్రి పొదిలి ఎస్ఐ వి వేమన పర్యవేక్షించారు. తెప్పోత్సవం నిర్వహించే సమయంలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఇంకా ఏమైనా చర్యలు తీసుకోవాలా అని ఆయన సభ్యులతో చర్చించారు. తెప్పోత్సవం రోజున బందోబస్తు ఏర్పాట్లు పై కూడా మాట్లాడారు. తొలి సారిగా పొదిలిలో తెప్పోత్సవం జరుగుతున్నందున భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉందని ఆలయ కమిటీ చెబుతున్నారు. భక్తులు కూడా ఎప్పుడెప్పుడు తెప్పోత్సవం జరుగుతుందోనని ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి 13వ తేదీన జరిగే ఈ తెప్పోత్సవం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతున్నామని ఎస్ఐ వి వేమన తెలిపారు. అందుకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

# దాహం కేకలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 10)

పశ్చిమ ప్రాంతం తాగునీటి కోసం తల్లడిల్లుతుంది. దాహార్తితో అల్లాడుతోంది. కొన్ని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నేటి సరఫరాను నిలిపివేయడంతో నానా పాటలు పడుతుంది. సోమవారం పెద్దారవీడు మండలం పోతంపల్లిలో జనం నీటి కోసం రోడ్డెక్కారు. పోచంపల్లి ఎస్సీ పాలెంలో ఉన్న బోర్లు అడుగంటిన 10 రోజులు అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవన్నారు. ట్యాంకర్లతో నీటి సరఫరాలో టిడిపి నేతల దోపిడిని అరికట్టేందుకు హేతుబద్ధమైన చర్యలు కు బదులు అధికారులు ఏకంగా సరఫరా నిలిపివేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. పోతంపల్లి గ్రామస్తులు సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో దిగారు. మండలంలో నీటి సమస్య తీవ్రంగా ఉండగా ఎక్కడికి అక్కడ ప్రజలు ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. పది రోజుల నుంచి మహిళలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న అధికారులు కూటమి నాయకులు చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే తప్ప న్యాయం జరగలేదంటూ ఎస్సీ పాలెం ప్రజలు ఆందోళనకు దిగారు. వర్షాకాలం వేసవికాలం అన్న తేడా లేకుండా అనేక గ్రామాల్లో నీటి కోసం జనం అవస్థలు పడుతున్నారు. ప్రజలు అధికారుల దృష్ట్యా తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ ప్రక్రియ ఎప్పటికీ పూర్తవుతుంది. తిరిగి నీటి సరఫరా శాశ్వతంగా చేస్తారా లేదా అన్నది అర్థం కాక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# పొగాకు కొనుగోళ్లు ప్రారంభం



# పిఠాపురం కార్యక్రమ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ
# ఆవిర్భావ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## జనసైనికులకు పిలుపునిచ్చిన మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 10)

ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ కార్యక్రమాన్ని జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఠాపురంలోని సభ ప్రాంగణంలో డొక్కా సీతమ్మ పేరు మీదుగా ఉచిత భోజన కార్యక్రమాన్ని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి మార్కాపురం నియోజకవర్గంలో ఉన్న జనసైనికులు ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా ఉండి సభకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఎవరు చేయవలసిన పనులు వారు చక్కగా నిర్వహించి ఈ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని జనసైనికులకు సూచించారు. తొలుత పిఠాపురం కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఇమ్మడి కాశీనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశిరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, అల్లూరు పోలేరమ్మ ధర్మకర్త మట్టం శ్రీను, మార్కాపురం జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, బెల్లంకొండ రామకృష్ణ, బెల్లంకొండ గోపి, గుండెబొమ్ము శ్రీను, పగడాల ఆదినారాయణ, ఐతా సుబ్బిశెట్టి, విజయరావు రంగారావు, ఈర్నపాటి సుబ్బారావు, కంభం వెంకటరమణరావు, శివ సింగ్, ఎలిశెట్టి భరత్, షఫీ, భూషణ్, వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, బొందిలి బాలబాయి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.




# కందుకూరు వైసీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 10)

కందుకూరు వైసీపీ కార్యాలయంలో సోమవారం భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళకు మొదటి పాఠశాల స్థాపించిన సంఘసంస్కర్త, ఆధునిక భారత చరిత్రలో ధ్రువతార, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం, వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైభవంగా నరశింహ్వాస్వామి వార్షికోత్సవం వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 10)

స్థానిక కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్వామి వారి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం హెూమాలు జరిగాయి. అనంతరం నరసింహ్వాస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా జరిగింది. స్వామి వారికి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, దేవాలయం కార్యదర్శి కొప్పరపు కోట వెంకట సత్యనారాయణ, కోశాధికారి ఉప్పాల నరసింహారావు, దేవకి సుబ్రహ్మణ్యం, కొలిపర్తి మారుతి, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ధూళిపాళ వీరభద్రరావు, కమిటి సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మారెళ్ళ ఉమా కాంత్, ఉప్పాల సుబ్బారావు, మాలకొండయ్య, హనుమంతరావు, ఎంసీకె రెడ్డి రఘురామిరెడ్డిలు పాల్గొన్నారు.

# మత్తు డాక్టర్ పోస్టును మంజూరు చేయించడం ద్వారా రెగ్యులర్ ఆపరేషన్స్‌కి తోడ్పడండి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 10)



మత్తు డాక్టర్ పోస్టును మంజూరు చేయించడం ద్వారా కనిగిరి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయవలసినదిగా సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ముగ్గురు గైనకాలజిస్ట్‌లు ప్రస్తుతం ఉన్న, ఆపరేషన్స్కు అవకాశం లేకుండా పోయింది. స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రి అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదన్నారు. అదే సమయంలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి, మత్తు డాక్టర్ పోస్టును మంజూరు చేయించడం ద్వారా కనిగిరి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉందన్నారు. ఆరు మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా అందుబాటులో ఈ హాస్పిటల్ ఉందన్నారు. కనుక ఆ వైపుగా దృష్టి సారించాలని ఆయన కోరారు.

# ఎస్సీ వర్గీకరణను జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి

## ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

ఎస్సీ వర్గీకరణను జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. ఒంగోలులోని అంబేద్కర్ భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్రహ్మయ్య మాట్లాడుతూ యస్సీ వర్గీకరణకు మూలం చంద్రబాబు నాయుడు అన్నారు. యస్సీ రిజర్వేషన్లు ఎ,బి,సి,డిలుగా వర్గీకరించాలని, 1994లో ఉద్యమం ఏర్పడటం జరిగిందన్నారు. 1996 సంవత్సరము చంద్రబాబు ప్రభుత్వం రామచంద్రరాజు కమీషన్ ఏర్పాటు చేయడం, కమీషన్జనాభా దామాషా ప్రకారం యస్సీలను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించాలని నివేదిక సమర్పించడం, రామచంద్రరాజు కమీషన్ ప్రామాణికంగా వర్గీకరణ అమలు కావడం జరిగిందన్నారు. అలాగే 2007లో వేసిన ఉషా మెహరా కమీషన్ జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ జరగాలని కేంద్రానికి నివేదిక సమర్పించినదన్నారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే అమలు చేసుకోవచ్చని 1 ఆగస్ట్ 2024న సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమీషను కూడా పై కమీషన్ నివేదికలను దృష్టిలో ఉంచుకొని జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ జరపాలని రాష్ట్ర వ్యాప్తంగా వినతి ప్రతాలు ఇవ్వటం జరిగిందన్నారు. అనాడు యస్సీ జనాభా 1,38,78,078, మాల మాదిగల జనాభా సంఖ్య 1,22,72,853 మంది. అందులో మాదిగలు 67,02,609, మాలలు 55,70,853 మంది, ఉప కులాలు 1,65,205. మాలలు కన్నా మాదిగలు 11,32,365 మంది ఎక్కువైనా రామచంద్రరాజు కమీషన్ అనాటి జనాభా దామాషా ప్రకారం 15 శాతం రిజర్వేషన్లను ఎ1, బి7, సి6, డి1 లుగా కేటాయించడం జరిగిందన్నారు. అనాడు ఇదే చంద్రబాబు జిల్లా యూనిట్ వర్గీకరణ అమలుచేసి ఉంటే, ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాల్లో 15 జిల్లాల్లో మాదిగలకు 9.11 శాతం వాటా దక్కేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు కట్టుబడిన ప్రభుత్వం నేడు విభజన ఆంధ్రప్రదేశ్లో జిల్లా యూనిట్ అనడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఉదాహరణకు నేడు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం యస్సీ వర్గీకరణ అమలుకోసం వేసిన షమీమ్ అక్తర్ కమీషన్ నివేదికను పరిశీలిస్తే జనాభా దామాషా ప్రకారం బేడబుడగ జంగాలతోపాటు అత్యంత వెనుకబడిన 14 కులాలను కలిపి వారి జనాభా 1.71,625 మందిగా వారికి 1శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అలాగే మాదిగలు 32,33,642 కాగా వారితోపాటు మాదిగ ఉప కులాలు 17ను కలిపి వారి జనాభా 32,74,377గా తెలిపి, వారికి 9శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగిందన్నారు. అలాగే మాల, మాల అయ్యవార్లు 15.27,143 మందికాగా, వీరితో అది ఆంధ్ర. అది ద్రావిడ, మాల సాలె, నేతకా నిలతో పాటు 22 కులాలను ప్రకారం వర్గీకరణకు కట్టుబడిన ప్రభుత్వం నేడు విభజన ఆంధ్రప్రదేశ్లో జిల్లా యూనిట్ అనడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఉదాహరణకు నేడు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకోసం వేసిన షమీమ్ అక్తర్ కమీషన్ నివేదికను పరిశీలిస్తే జనాభా దామాషా ప్రకారం బేడబుడగ జంగాలతోపాటు అత్యంత వెనుకబడిన 14 కులాలను కలిపి వారి జనాభా 1,71,625 మందిగా వారికి 1శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అలాగే మాదిగలు 32,33,642 కాగా వారితోపాటు మాదిగ ఉప కులాలు 17ను కలిపి వారి జనాభా 32,74,377గా తెలిపి, వారికి 9శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగినదన్నారు. అలాగే మాల, మాల అయ్యవార్లు 15,27,143 మందికాగా, వీరితో అది ఆంధ్ర, అది ద్రావిడ, మాల సాలె, నేతకాని లతో పాటు 22 కులాలను, కలిపి వారి జనాభా 17,71,682 తెలివి వారికి 5శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది. ప్రస్తుత షమీమ్ అర్ నివేదికను గమనిస్తే తెలంగాణా రాష్ట్రంలో ఎ మాదిగ, మాదిగ ఉప కులాలకు 10శాతం రిజర్వేషన్లు దక్కినట్లు మనం గమనించవచ్చన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు చేసిన వర్గీకరణలో మాకు దక్కింది 7 శాతమే కానీ, మేము సామాజిక న్యాయానికి కట్టుబడి అన్ని కులాలకు మేలు జరగాలనే సంకల్పంతో ముందుకు సాగామన్నారు. నేడు విభజన ఆంధ్రప్రదేశ్‌లో యస్సీ జనాభా 84,45,400 అందులో మాలలు 40,43,101 మంది, మాదిగలు 34,68,967 మంది, ఉప కులాలు 9,33,332 మంది. వీరి జనాభా దామాషా ప్రకారం మాలలకు 7 శాతం, మాదిగలకు 6శాతం, ఉప కులాలకు 2 శాతం వస్తుందన్నారు. కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్త జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు తిలోదకాలు ఇచ్చి, నేడు జిల్లా యూనిట్ గా ముందుకు వస్తే, వర్గీకరణ చేసినట్లు చేసి, నాడు, నేడు మాదిగలను మభ్యపెట్టినట్లు అవుతుందని తెలియజేస్తున్నామన్నారు. జిల్లా యూనిట్ ద్వారా వర్గీకరణ చేయాలని చూస్తే, రాజ్యాంగంలోని 371 డి ఆర్టికల్ నీ ఉల్లంఘించిన వారు అవుతారని, తద్వారా అనేక రకాల సాంకేతిక సమస్యలు వస్తాయని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తూ, ఏ.పి.లోమాదిగల కంటే, మాలలు ఎక్కువ ఉంటే, వారి వాటా వారికి జనాభా దామాషా ప్రకారం దక్కాలని, మాదిగలుఎంత ఉంటే అంత వారి వాటా దక్కాల్సిందేనని తెలియజేస్తూ, సామాజిక న్యాయానికి కట్టుబడిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యస్సీల జనాభాకు అనుగుణంగా వారి వారి దామాషా ప్రకారం రాష్ట్ర యూనిట్ వర్గీకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ అలూరి చిరంజీవి, కోటి, గోపి, రేణమాల మాధవ, కృష్ణ మాదిగ, ముట్లూరి మోజెష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాటిపర్తిని సన్మానించిన వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 10)

మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంటలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఆళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గం అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు వనపర్తి మాలతి. ఈ సందర్భంగా దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోతంపల్లిలో తీవ్ర నీటి సమస్యకు పరిష్కారం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 10)

పోతంపల్లి గ్రామంలో తీవ్ర నీటి సమస్య ఉండటంతో వెంటనే ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పోతం పల్లి గ్రామంలో నీటి సమస్యకు పరిష్కారం చేయవలిసిందిగా కోరినట్లు చెప్పారు. వెంటనే కలెక్టర్ స్పందించి అక్కడ ఉన్న గ్రామ సర్పంచ్ పాలగిరి రామాంజిరెడ్డి, అధికారులతో మాట్లాడి నీళ్ల సమస్యకు పరిష్కారం చేయడం జరిగింది. నీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు అందరూ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కి, సర్పంచ్ పాలగిరి రామాంజి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు మధ్యాహ్న భోజనం పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, మార్చి 10)

నీడ్ ఎన్ డీడ్ సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని కంభం సెంటర్‌లో అనేక మంది పేద ప్రజలకు మధ్యాహ్నం భోజనం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నీడ్ ఎన్ డీడ్ అధ్యక్షులు రాజేష్ కుమార్, ఆదిలక్ష్మి, సీఐ పి సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదుబాబు, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, రాఘవ, బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేష్ కుమార్ మాట్లాడుతూ భోజనాల కార్యక్రమం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కూడా మరెన్నో చేస్తానని అలాగే ఈరోజు ఈ కార్యక్రమానికి సహకరించిన ట్రాఫిక్ పోలీస్ వారికి, మున్సిపాలిటీ సిబ్బంది మీరావలి, క్రిష్ణ, సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ పి.సుబ్బారావు చేతుల మీదుగా పేద ప్రజలకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని చేసి పాల్గొన్నారు.

## పత్తి రవీంద్రబాబు పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)

నెల్లూరు కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ వద్దగల శాంతి అపార్ట్మెంట్‌లో సాయినాథ్ అండ్ కో అధినేత, పెద్దలు పత్తి రవీంద్రబాబు స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా పత్తి రవీంద్రబాబు పార్థివ దేహానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కలిసి వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళు లర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భగవంతుడు ప్రార్థించారు. రవీంద్ర బాబు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుందాం

### ఇంటిగ్రేటెడ్ లీగల్ టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, మార్చి 10)

పేద వర్గాల విద్యాసేవకు కట్టుబడిన మహోన్నత మాతృమూర్తి సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుందామని సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డిడి.ఓ డాక్టర్ పి.హరిణి పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి ఆదేశాల మేరకు మండలంలోని అనేక గ్రామాల్లో దివ్యాంగులపై సర్వే చేసిన ఇంటిగ్రేటెడ్ లీగల్ టీం ముగింపు కార్యక్రమం సోమవారం పిహెచ్సిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సభా సంచాలకుడిగా సిహెచ్ఓ ఆర్. ప్రసాద్ వ్యవహరించగా, ప్యానెల్ న్యాయవాది, జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ హరిణి మాట్లాడుతూ ఎన్నో అననుకూల పరిస్థితులను ఎదిరించి పేద వర్గాల విద్యార్థులకు విద్యా బోధన చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. జిల్లా లోక్ అదాలత్ కోర్టు వారు ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ లీగల్ టీం ద్వారా మండలంలోని అనేక గ్రామాల్లో దివ్యాంగులపై సర్వే నిర్వహించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. పారా లీగల్ వాలంటీర్ పి. సతీష్ మాట్లాడుతూ జిల్లా కోర్టు వారి ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమానికి వైద్య శాఖకు చెందిన ఏఎన్ఎంలు ఎంతో తోడ్పాటుగా నిలిచారన్నారు. విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఎద్దు విజయ్ కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతున్న ప్రతి వైద్యులు, నర్సులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఎంతో అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా సహకరించిన ఏఎన్ఎం ,ఆశా వర్కర్లను ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు డాక్టర్ జె.నాగరాజు, డాక్టర్ ప్రశాంతరెడ్డి, పిహెచ్ ఏన్ ఏమ్. వీరమ్మ, ఎన్. సలోమి, ఏ ఎన్ ఎమ్ డి.భాగ్యలక్ష్మి, కె. కృష్ణవేణి, హెల్త్ సూపర్వైజర్ బి. కృష్ణ, ఆశా వర్కర్లు టి. సుజాత, శ్రీలక్ష్మి, ఏ. భ్రమరాంబ, డి.మాధవి, ఆర్.లక్ష్మి, బి.సులోచన, ఆర్.మణి రత్నకుమార్, స్టాఫ్ నర్సు టి.ఝాన్సీ తదితరులు పాల్గొనగా మహిళా దినోత్సవ సందర్భంగా పలువురిని వారి సేవలు గుర్తించి సత్కరించారు.






## భారత పెట్రోలియం, సోలార్ కంపెనీల ఏర్పాటు పై నిరసన

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 10)

మండల పరిధిలోని కరేడు అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం భారత పెట్రోలియం, సోలార్ కంపెనీల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా భూములను తీసుకొని ఫ్యాక్టరీల నిర్మాణంకు చేయు ప్రయత్నాన్ని నిరసిస్తూ దళితులు నిరసన తెలిపారు. రైతుల దగ్గర భూములు తీసుకొని వారికి నష్టపరిహారం చెల్లిస్తే సెంటు భూమి లేని దళితుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైతుల భూముల పై ఆధారపడి జీవిస్తున్న దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ సెంటు భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్నటువంటి పరిశ్రమల వలన తీవ్ర ఇబ్బందులు గురవుతారని చదువు లేని వారికి ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఒక పక్క చంద్రబాబునాయుడు ఇటీవల కందుకూరు బహిరంగ సభలో అమరావతి రైతులను ఆదర్శంగా తీసుకొని కందుకూరి నియోజకవర్గంలోని సముద్ర తీర ప్రాంతంలోని రైతులు పెద్దపెద్ద కంపెనీలకు భూములు ఇవ్వాలని ప్రకటించటం దారుణమని అన్నారు. ఎలాంటి ప్రయోజనం లేకుండా దర్శి ప్రాంతంలో వేలాది ఎకరాలు భూములు ఉండగా అక్కడ ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా పచ్చని పంట పొలాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందని కారణంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద హైడ్రామా ఆడుతున్నారని శ్రీనివాసులు ఆరోపించారు రాష్ట్రానికి పరిశ్రమలు అవసరమే కానీ పచ్చని పొలాల్లో కాదని నిరుపయోగంగా ఉన్న స్థలాలలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా ప్రజలకు న్యాయం జరుగుతుందని శ్రీనివాసులు అన్నారు త్వరలో ప్రధానమంత్రిని కలిసేటువంటి ఒక రాజకీయ నాయకుని ద్వారా ప్రధానిని కలిసి వినతిపత్రం సమర్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ కసుకుర్తి సుబ్బారావు, దారా శ్రీనివాసులు, గంజి కోటేశ్వరరావు, కొక్కిలిగడ్డ లక్ష్మణరావు ,పాలేటి సుబ్బారావు ,నాళం సుబ్బారావు నాయుడు, ఏడుకొండలు, ఎర్ర మాల సంగీతరావు చిరుతోటి సుబ్బారావు మెడసర రమణయ్య సంఖ్య నరసింహారావు చిరుతోటి బాలకోటయ్య , కరేటి చిన్నయ్య, సురేష్ , భుజంగరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం




## బడుగు బలహీన వర్గాలకు చెందిన బీద రవిచంద్ర, బీటి నాయుడు, కావలి గ్రీష్మ ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడం నిదర్శనం నందికనుమ బ్రహ్మయ్య

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 10)**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనము బ్రహ్మయ్య సోమవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి నామినేటెడ్ పదవి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి (పి.కృష్ణయ్య) కేటాయించింది. బీసీ అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అదే బాటలో సీఎం చంద్రబాబు కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారు. "నా బీసీలు" అంటూ అధికారంలోకి వచ్చి బీసీలను జగన్ రెడ్డి ఊచకోత కోస్తే... బడుగు, బలహీనవర్గాలు కూడా ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవ్వాలని చంద్రబాబు కృషి చేస్తున్నారు. బీసీల పై దాడులు, హత్యలు, అక్రమ కేసులు, వేధింపులే అజెండాగా పెట్టుకుని గత ప్రభుత్వం పాలించింది. జగన్ రెడ్డి తన సామాజికవర్గానికి చెందిన వారినే అన్ని నామినేటెడ్ పదవులను భర్తీ చేసుకున్నాడు. నేడు కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఏ ప్రభుత్వం ఇవ్వని ప్రాధాన్యతను ఇస్తోంది.

### బీసీలకు కేటాయించిన కీలక పదవులు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా 2 బీసీలు, ఒక్కరు దళిత మహిళకు కేటాయించి.. బడుగు, బలహీన వర్గాల బంధువుగా చంద్రన్న నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి కె.విజయానంద్‌కు అవకాశం కల్పించారు. ఉమ్మడి ఏపీలో గాని, నవ్యాంధ్రలో గాని ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదు. తొలిసారిగా బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుదే. అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈఓగా బీసీ వర్గానికి చెందిన శ్యామల రావును నియమించారు. గత డీజీపీ ద్వారకా తిరుమలరావు బీసేనే, టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్. అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ నేత, బీసీ వర్గానికి చెందిన వారు చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అవకాశం. ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా మరో బీసీ ముద్దాడ రవిచంద్రను అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి పీ. కృష్ణయ్యను నియమించారు.

### బీసీల సంక్షేమానికి తెలుగుదేశం కృషి

రాష్ట్రంలోని మద్యం షాపుల్లో బీసీలకు 10 శాతం షాపులను కేటాయించారు. బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. జగన్ రెడ్డి హయాంలో రద్దు చేసిన ఆదరణ లాంటి పథకాలు కూటమి ప్రభుత్వంలో మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1000 కోట్లు కేటాయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీల సంక్షేమానికి 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రూ.39,007 కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.47,000 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించింది. టీడీపీ పాలనలో బీసీ కార్పొరేషన్లు, ఉపాధి అవకాశాలు, విద్య, ఉద్యోగుల్లో రిజర్వేషన్లు కల్పించి బీసీల ఎదుగుదలకు రెడ్ కార్పెట్ వేసింది.

### వైసీపీ పాలనలో బీసీలపై వివక్ష

జగన్ అధికారంలోకి రాక ముందు "నా బీసీలు" అని గొంతు



చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చారు. స్థానిక సంస్థల్లో జగన్ రెడ్డి 34 శాతం నుంచి 24 శాతానికి బీసీలకు రిజర్వేషన్ కోత వేశారు. దీంతో 16,600 మంది బీసీలు పదవులకు దూరమయ్యారు. బీసీ కార్పొరేషన్ నిధుల నుండి రూ.3,432 కోట్లను జీవో నెం.6 ద్వారా దారి మళ్లించేశారు. వైసీపీ పాలనలో బీసీలకు నిధులు కేటాయించడంలో అసమర్థత, అవకాశాల కోత, రాజకీయంగా పక్కన పెట్టడం వంటివి చేసి వంచనకు గురి చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజికవర్గానికి చెందిన వాళ్లనే జగన్‌రెడ్డి నియమించారు.

# ఇంటూరి పై గోబెల్స్ ప్రచారాలు సబబు కాదు

## జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 10)**

పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్‌రావు స్థానిక కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై ఇటీవల కొన్ని వర్గాల వారు విషం చిమ్ముతున్న వైనాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన ప్రజాప్రతినిధులు కాకుండా కొన్ని వర్గాల వారు తాము రాసింది జరగాలి అనే ధోరణిలో ఉండటం దారుణం. ప్రజా సమస్యలు లేవనెత్తు తున్నాము అనే ముసుగులో తమ సొంత లబ్ధి కోసం తాము ఆశించింది సదరు ఎమ్మెల్యే నుంచి దక్కలేదు అనే అక్కసుతో పెన్ను ఉంది కదా గొట్టం ఉంది కదా అని ఎంతకైనా దిగజారడం దారుణం. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. అలాగే గ్రామ స్థాయి నాయకుడు నుంచి సీఎం వరకు మేము చెప్పిందే వినాలి అనే ధోరణిలో కూటమి ప్రభుత్వం లో చీలికలు వచ్చే విధంగా గోబెల్స్ ప్రచారాలు సబబు కాదు అని భాస్కర్ రావు గారు అన్నారు. అలాగే ప్రస్తుత కందుకూరు కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై కొంతమంది పనికట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేయడం కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నాం అని భాస్కర్ రావు ఉద్ఘాటించారు. జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు గారు తన సందేశాన్ని ఇస్తూ గత వైకాపా ప్రభుత్వ కాలంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని కందుకూరు నియోజకవర్గంలో రైతు భాందవుడు కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధికి పలు చర్యలు తీసుకోవడం నచ్చని కొన్ని వర్గాల వారు పదేపదే ఫేక్ ప్రచారాలు చేయడం నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడమే అని శ్రీనివాసులు అన్నారు. రాళ్ళపాడు రిజర్వాయర్ ఎడమ కాల్వ గేట్ వాల్వ్ మరమ్మతులకు గురైతే 15 రోజులు పాటు రైతుల సంక్షేమం కోసం రాత్రింబవళ్ళు అహర్నిశలు కృషి చేసిన అంశం మరువకూడదు . అంతేగాక పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి వేగవంతంగా పూర్తి చేసే పనిలో ఉన్న యువ నాయకుడు ఇంటూరి నాగేశ్వరరావు పై ఫేక్ ప్రచారాలు దారుణం అని శ్రీనివాసులు అన్నారు. లింగ సముద్రం మండల జనసేన అధ్యక్షుడు అంగులూరి నరసింహారావు తన సందేశాన్ని ఇస్తూ అభివృద్ధి ప్రధాత ఇంటూరి నాగేశ్వరరావుపై ఫేక్ ప్రచారాలు దారుణం అన్నారు. రైతు బిడ్డ గా రైతులకు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అని నరసింహారావు కితాబు ఇచ్చారు. గుడ్లూరు మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ తన సందేశాన్ని ఇస్తూ గోబెల్స్ ప్రచారాలు చేయడం ఈమధ్య కొంతమందికి ప్యాషన్ అయ్యింది. ఒక వ్యక్తి చేసిన తప్పు ఆ వ్యక్తి తాలూకు సామాజిక వర్గానికి అంటగట్టడం ఎంత తప్పో గ్రామ స్థాయిలో చిన్నపాటి నాయకుడు చేసే తప్పులు శాసనసభ్యులకు అంటగట్టడం అనేది కూడా అంతే పొరపాటు. అభివృద్ధి కాముకుడు కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై ఫేక్ ప్రచారాలు చేయడం దారుణం అని శ్రీనివాస్ అన్నారు.

# రబీ సీజన్‌లో 8666 ఎకరాల్లో శనగ పంట సాగు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)**

జిల్లాలో 2024-25 రబీ సీజనులో 8666 ఎకరాల్లో శనగ పంటను సాగు చేసారని, ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్న శనగ పంటకు ఒక క్వింటాళ్లకు రూ.5650 కనీస మద్దతు ధరగా ప్రకటించిందని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో శనగపంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న ఎడల మార్క్ ఫెడ్ నా ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రల ద్వారా నేరుగా రైతుల వద్ద నుంచి శనగ పంటను కొనుగోలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందుకు గాను రైతులు ముందుగా తమ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ -పంటలో నమోదు కాబడినటువంటి విస్తరణ అననుసరించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 11, 2025 నుండి 10 రోజుల వరకు (అనగా మార్చి 20, 2025 వరకు) జరుగుతుంది. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత రైతుల వివరములను క్రోడీకరించి ముందుగా చిన్న, సన్న కారు రైతుల నుండి తదుపరి మాత్రమే పెద్ద రైతుల నుండి పంట ఉత్పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు నుంచి రోజుకు 25 కింటాలు పంట ఉత్పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు తమ పంట ఉత్పత్తిని బాగుగా ఆరబెట్టుకుని నాణ్యత ప్రమాణములకు తగినట్టుగా , తేమ శాతం 14 శాతం కన్నా తక్కువ ఉండునట్లు చూసుకొని తమకు కేటాయించబడిన కొనుగోలు కేంద్రం వద్ద కు తీసుకొని రావాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధారంగా రైతులకు ముందస్తుగా కొనుగోలు తేదీలను కేటాయించడం జరుగుతుందనీ, ఆయా తేదీలలో కొనుగోలు కేంద్రం ఇంచార్జిని సంప్రదించి పంట ఉత్పత్తిని తీసుకొని రావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతుల పంట ఉత్పత్తిని జల్లెడ వేసి తేమ శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలకు తగినట్లుగా ఉన్న ఎడల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన పంట ఉత్పత్తిని మార్కెఫెడ్ సమకూర్చిన నూతన గోనె సంచులలోనికి మార్చుకొని రైతుల గోనె సంచులు తిరిగి ఇవ్వబడతాయనీ, మరియు ఖాళీ గోనె సంచులను ముందుగా రైతులకు ఇవ్వడం జరగదన్నారు. కొనుగోలు చేయబడిన శనగ పంటకు మరియు గిడ్డంగి వద్ద ఆమోదించిన సరుకు మాత్రమే సంబంధించిన నగదును 15 రోజులలో రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు తమ ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలను వాడుకలో ఉండునట్లు సరి చూసుకోగలరని కోరారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించ నటువంటి, రంగు మారిన శనగలు కొనుగోలు చేయబడవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యత ప్రమాణములు ( గరిష్టంగా) ఈ విధంగా తెలిపారు.

తేమ శాతం14%, ఇతర వ్యర్థ పదార్థాలు 1% ,ఇతర పప్పు దినుసు గింజలు 3%, దెబ్బతిన్న పప్పు దినుసు గింజలు 3%, కొద్దిగా దెబ్బతిన్న, రంగులేని పప్పు దినుసు గింజలు 4%, పక్వానికి రాని, ముడత, కుచించకపోయినా పప్పు దినుసు గింజలు 6%, ఇతర శనగ పంట రకాల గింజలు. 2%, పురుగు పట్టిన పప్పు దినుసు గింజలు 4% మించి ఉండరాదన్నారు. శనగ పంటను విక్రయించుకోవడంలో రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కింది తెలియపరిచిన నెంబర్ల ద్వారా సహాయం పొందాలని కోరారు.

## మంత్రి నారాయణ దంపతుల వివాహ వార్షికోత్సవ సంబరాలు

### పలు డివిజన్లలో సేవా కార్యక్రమాలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)**

మున్సిపల్ శాఖ మంత్రి అభివృద్ధి ప్రదాత డాక్టర్ పొంగూరు నారాయణ, రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ శుభ సందర్భంగా సోమవారం నెల్లూరు నగర పరిధిలోని 3,4,5 డివిజన్ల తెలుగుదేశం పార్టీ మహిళా క్లస్టర్ ఇంచార్జ్ మంజుల, మైనార్టీ నాయకులు షేక్ మన్సూర్ ఒక నిరుపేద ముస్లిం మహిళ క్యాన్సర్ వ్యాధి సోకి ఇటీవల కాలం చేయడంతో ఆమె కుటుంబ సభ్యులకు బియ్యం, నిత్యవసర సరుకులు, రంజాన్ తోఫా, కూరగాయలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారాయణ, రమాదేవి వివాహ వార్షికోత్సవ సందర్భంగా అలాగే రంజాన్ మాసం పురస్కరించుకొని ఒక నిరుపేద ముస్లిం మైనార్టీ కుటుంబానికి సహకారం అందించడం జరిగిందన్నారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తూ, నగరంలో పేదల సంక్షేమం ,అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజా నాయకులు పొంగూరు నారాయణ, రమాదేవి సంపూర్ణ ఆయుష్షుతో సుఖ, సంతోషాలతో నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా భగవంతుని,ఆ అల్లాని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఈ పంట నమోదు చేయించుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 10)**

పెద్దారవీడు మండలంలో మండల వ్యవసాయ అధికారి కే.బుజ్జి బాయి పెద్దారవీడు రైతు సేవ కేంద్రానికి సందర్శించి ఈ పంట యొక్క ఈ కేవైసీ రిపోర్ట్ను పరిశీలించారు. అదేవిధంగా రబీ 2024లో ఈ పంట నమోదు చేసుకున్న రైతులందరినీ రైతు సేవ కేంద్రంలో సోషల్ ఆడిట్ చేయడం జరిగింది. రైతులతో ఈ పంటలో నమోదులో ఇంకేమైనా తప్పులు గాని, చేర్పులు గాని ఉంటే వెంటనే ఎడిట్ చేసుకోమని వివరించారు. గ్రామంలో ఇంకా ఎవరైనా రైతులు ఈ పంట నమోదు చేయించుకోకపోతే వెంటనే నమోదు చేపించుకోవాలని సూచించారు. ఈ పంటలో నమోదు చేసిన ప్రతి ఒక్క రైతు యొక్క డేటాని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారిణి కే బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకి నివాళులర్పించిన పాఠశాల సిబ్బంది



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 10)**

మండలంలోని మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి , సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి, భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పాఠశాల సిబ్బంది ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కట్టా నాగమణి, విజయ భాస్కర్‌రెడ్డి, శశి భూషణ్, హిమబిందు, రావులపల్లి శ్రీను, శ్రీదేవి, విజయలక్ష్మి, నారాయణరెడ్డి, మోషే, దద్దాల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సుజాత, కిషోర్, సంధాని, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయిలను సన్మానించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభినందన



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)**

జిల్లా నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నామినేషన్ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న సోమిరెడ్డి. రవిచంద్రతో పాటు బీటీ నాయుడు, కావలి గ్రీష్మను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభినందించారు.

## యువత పోరుకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, మార్చి 10)**

నెల్లూరు జిల్లాలో 12వ తేదీ నిర్వహించే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరును జయప్రదం చేయండని యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించి సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ శ్రేణులకు మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గపార్టీ ఇంఛార్జ్ కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసిన ఈ కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా నిలుస్తూ మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 12న మన నెల్లూరు జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువకులు, కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌కు 77 ఫిర్యాదులు బాధితులకు త్వరితగతిన న్యాయం అందిచడమే లక్ష్యం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)**

ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు , పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

**ఫిర్యాదుల్లో కొన్ని....**

తనకు, మరికొంత మంది రైతులకు సబ్సిడీ పనిముట్లు ఇప్పిస్తామని దర్శికి చెందిన ఒక వ్యక్తి రూ.16,82,000 డబ్బులు తీసుకోని రెండేళ్లు గడుస్తున్న వస్తువులు కానీ, డబ్బులు ఇవ్వటం లేదని దర్శికి చెందిన రైతులు ఫిర్యాదు చేశారు. తన కుమారుడుకి కరెంటు ఆఫీస్‌లో ఉద్యోగం ఇప్పించమని తన వద్ద నుంచి ఆరు లక్షల రూపాయలు డబ్బులు ఒంగోలు చెందిన ముగ్గురు వ్యక్తులు తీసుకోని ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నారని ఒంగోలు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, సీసీఎస్ సీఐ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తాన్, ప్రభాకరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించి, హద్దులు చూపాలి

**తహసీల్దార్ ఆఫీస్ వద్ద సిపిఎం ధర్నా**

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 10)**

మండల పరిధిలోని కరేడు రామకృష్ణాపురంలో ఆక్రమణకు గురైన గిరిజనుల స్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించి, తక్షణమే హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ ఉలవపాడు తహసిల్దార్ ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు.అనంతరం తహసిల్దార్ లావణ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం ఉలవపాడు మండల నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ అధ్యక్షత వహించింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 17 వరకు ప్రజా చైతన్య యాత్రలు చేపట్టామని, ఈ సందర్భంగా మా యాత్ర దృష్టికి కరేడులో రామకృష్ణాపురం గిరిజనల స్మశాన స్థలం ఆక్రమణకు గురైందని అక్కడ గిరిజనులు తెలిపారని పేర్కొన్నారు. 1979లో కరేడులో రామకృష్ణాపురం గిరిజనుల కాలనీ ఏర్పడిందని తెలిపారు. ఆనాడే అప్పటిప్రభుత్వ అధికారులు 2.89 ఎకరాలస్మశాన స్థలాన్ని చూపారని తెలిపారు. అయితే క్రమక్రమంగా ఆ స్మశాన స్థలాన్ని కొద్ది మంది రైతులు ఆక్రమించారని, దాంట్లో జామాయిల్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులకి తెలిపిన ఆక్రమణలను ఆపలేకపోయారని పేర్కొన్నారు. ఇటీవల సచివాలయంలో అర్జీ ఇచ్చి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని







**స్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించి, హద్దులు చూపాలి**

సంబంధిత అధికారులకు తెలిపామని ఈ సందర్భంగా తెలిపారు. స్పందన లేకపోవడంతో ఈరోజు ఉలవపాడు తహసీల్దార్ ఆఫీస్ వద్ద గిరిజనుల స్మశాన స్థలాన్ని ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకొని, ఆ స్థలాన్ని సర్వే చేయించి హద్దులు చూపించాలని ధర్నా చేస్తున్నామని, ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు. ఆక్రమణలు తొలగించి హద్దులు చూపించ నట్లైతే గిరిజనులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లావణ్య సర్వే అధికారులు పంపి సర్వే చేయించి హద్దులు చూపిస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు మల్లవరపు అంకమ్మరావు, కత్తి వెంకటేశ్వర్లు, వీసం సుభాషిణి, మాణికల భాస్కర్, కత్తి జ్ఞానయ్య, కత్తి పెద్ద వెంకటేశ్వర్లు, రత్నకుమారి, ఎం ఏసురాణి, పి కృష్ణవేణి, సిహెచ్ మహేశ్వరి, మాణికల ధన లక్ష్మమ్మ, అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)**

జిల్లాలో స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 12 నెలల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రకటించిందని చెప్పారు. ఆ మేరకు ప్రతినెల మూడో శనివారం జిల్లాలో ఆయా శాఖల పరిధిలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి నెలా ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛాంధ్ర థీమ్ మేరకు ఆ నెలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందుగానే ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్ ను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కు ముందుగానే అందించాలని ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్వచ్ఛాంధ్ర పై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు స్వచ్ఛంద కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షించి, ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల అమలులో జిల్లా స్థాయి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, డస్ట్ బిన్ల వినియోగం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మొదలైన స్వచ్ఛాంధ్ర అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. డి ఆర్ డి ఏ, డ్వామా, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, విద్యాశాఖ, కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ, పిడి హౌసింగ్ మొదలైన శాఖలు ప్రధానంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు అమలుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై డాక్యుమెంటరీ రూపొందించి, ఫోటోలు అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలకు చేరువయ్యేలా చేపట్టాలని, జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తయారు చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, డీఈవో బాలాజీ రావు, డిటిసి చందర్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా సర్వే అధికారి నాగ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## సూక్ష్మ రుణ సంస్థల మొండి బకాయిలు అరికట్టే చర్యలపై మాగుంట ప్రశ్న

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)**

దేశంలో సూక్ష్మ రుణ సంస్థల (మైక్రో ఫైనాన్సు సంస్థలు) మొండి బకాయిలు పెరుగుదల, వాటి పెరుగుదల అరికట్టే చర్యలు, ప్రస్తుత



సంస్థల వివరాల, సహాయ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిచ్చారు. దేశంలోని సూక్ర్మ రుణ సంస్థల (మైక్రో ఫైనాన్సు సంస్థలు) కార్యకాలాపలను, ప్రదర్శనలను రిజర్వు బ్యాంకు నిరంతరం పర్యవేక్షిస్తుందని, మొండి బకాయిలను మాఫీ చేయడం అనేది రుణాల గడచిన కాల పరిమితి, పెట్టిన హామీ విలువ తదితర అంశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. 2020, 2021, 2022, 2023,2024 సంవత్సరాలలో చిన్న బ్యాంకులు రూ. 7,57,754 అప్పులు ఇవ్వగా, రూ.28,780 కోట్లు మొండి బకాయిల కాగా, రూ.13,741 కోట్లు అప్పులు మాఫీ చేయబడ్డాయని తెలిపారు. నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకు సంబందించి, రూ.4,40,056 కోట్లు అప్పులు ఇవ్వగా, రూ.14,150 కోట్లు మొండి బకాయిల కాగా, మాఫీ చేయబడ్డ అప్పుల వివరాలు అందవలసివున్నదని తెలిపారు. దేశంలో మొండి బకాయిల పెరుగుదల అరికట్టడానికి అన్ని బ్యాంకులు, సంస్థలకు రిజర్వు బ్యాంకు వారు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు ఇస్తుందని తెలిపారు.

# యువత పోరు పోస్టర్లు ఆవిష్కరణ

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 10)**

విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈ నెల 12వ తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'వైసీపీ మాచర్ల కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుందన్నారు. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నరసరావుపేట లోని వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయు కార్యక్రమం జరుగుతుందన్నారు.



విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదామన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతి దీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి. మార్చి 12వ తేదీనే వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నరసరావుపేటలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో జరుగును. కావున వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం.

# వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# వైసిపి యువత పోరును జయప్రదం చేయండి



**పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**
**యువతకు ఉద్యోగ కల్పనలో విఫలమైన కూటమి ప్రభుత్వం**
**నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి**
**ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాం**
**వెలిగొండ ప్రాజెక్టుకు టిడిపి చేసింది శూన్యం**
**మీడియా సమావేశంలో దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించే యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బూచేపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థను గాలికి వదిలేశారన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేసేందుకు తగిన స్థాయిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు. ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని గాలికి వదిలేసారు అన్నారు. రాష్ట్రానికి గత ముఖ్యమంత్రి జగన్ 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, వాటిలో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయి నడుస్తుండగా, నిర్మాణంలో ఉన్న మిగిలిన 12 మెడికల్ కాలేజీలు తమకు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అని ఎద్దేవా చేశారు. మెడికల్ సీట్లను అమ్ముకోవచ్చని దురుద్దేశంతోనే చంద్రబాబు ఈ పని చేశారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. జిల్లాలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఒక్క సెంటీమీటర్ నిర్మాణం కూడా చంద్రబాబు చేపట్టలేదు అన్నారు. ఇప్పటివరకు పూర్తయిన 90% నిర్మాణం కేవలం వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్ పూర్తి చేసినవే అన్నారు. తిరిగి వైసిపి అధికారంలోకి వస్తుందని, వలిగొండ ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం మాత్రమే పూర్తి చేస్తుందని జోష్యం చెప్పారు. అసెంబ్లీలో ప్రజల సమస్యల పట్ల తమ గళం విప్పేందుకు తగిన సమయం కేటాయించనందునే తాము ప్రతిపక్ష హెూదా అడుగుతున్నామన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో తగిన బలం లేకున్నా ప్రతిపక్ష హెూదా ఇచ్చారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడుకు ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత మాటలు మార్చటం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. చంద్రబాబు నాయుడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 12న నిర్వహించే యువత పోరు కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ చుండూరి రవిబాబు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, బత్తుల బ్రహ్మానందరెడ్డి, కుప్పం ప్రసాద్, కెవి రమణారెడ్డి, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ బన్నీ, జిల్లా యువజన అధ్యక్షులు గోగంటి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## యువత పోరు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తాటిపర్తి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 10)

ప్రకాశం జిల్లా ఒంగోలులో 12వ తేదీన తలపెట్టే యువత పోరు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను అలానే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన "యువత పోరు" కార్యక్రమం చేపట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో 12వ తేదీన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ఈరోజు "యువత పోరు" పోస్టర్ విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తన క్యాంపు కార్యాలయంలో తెలిపారు. యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన యువత పోరు పోస్టర్ విడుదల కార్యక్రమం అనంతరం మీడియా ద్వారా పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ,యువకులను, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని తెలిపారు. 12వ తేదీన వైసీపీ విగ్రహం వద్ద ప్రారంభమై భారీ ర్యాలీగా నడుచుకుంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

## జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను వంచనచేసింది జగన్మోహన్‌రెడ్డి
## ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 10)

2019 ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతను నమ్మించి దారుణంగా మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున "యువతపోరు" అనే పేరుతో మరలా యువతను మోసం చేయడానికి రోడ్డు ఎక్కటం సిగ్గుమాలిన చర్య అని హెచ్చరించారు. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులతో పాటు, విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన ,అమ్మఒడి పేర్లతో ప్రజలను మభ్యపెట్టి,మోసం చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన అనంతరం కొన్ని కోట్ల బడ్జెట్ ను విడుదల చేయకపోవడం వలన చాలామంది ఆ ఫీజులు చెల్లించలేని విద్యార్థులు కోకొల్లలు అని , చివరకు కాలేజీల యాజమాన్యాల పరిధిలోనే సర్టిఫికెట్లు ఉండటం ప్రతి ప్రైవేట్ కాలేజీలలో మీరు ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుందని చెప్పారు. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డితో పాటు తమ వైసిపి నాయకుల అక్రమ సంపాదన కొరకు యువతను ఉపయోగించి లిక్కర్, గంజాయి, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలతో చేపించి కోట్ల రూపాయల సంపాదించారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానంగా వనరుగా ఉండవలసిన యువతను పక్కదారి మళ్ళించి ఆ విద్యార్థుల తల్లిదండ్రుల కడుపుకోతకు కారణం జగన్మోహన్ రెడ్డి కదా. అని చెప్పారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉపాధి, ఉద్యోగాలే లక్ష్యంగా ప్రైవేటు ,ప్రభుత్వ ఉద్యోగాల కొరకు అన్వేషిస్తున్నారని గుర్తు చేశారు. త్వరలో సుమారు 17,000 టీచర్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు . ఇప్పటికే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇప్పటికే చాలా మంది యువతకు రాష్ట్రం, దేశం విదేశాలలో ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు.

## కోడూరు బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**రోడ్డును నిర్మించడంతో పాటు వాటర్ స్పోర్ట్స్, టూరిజం పార్కు ఏర్పాటు చేయాలి**
**అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
**సానుకూలంగా స్పందించిన రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)

తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు బీచ్ కు ఎంతో ప్రాధాన్యం ఉంది. వేళాంగిణి మాత చర్చి ఉండటంతో ప్రతి వారం వేలాదిగా పర్యాటకులు వస్తుంటారు. కోడూరు బీచ్‌కు సమీపంలోనే కృష్ణపట్నం పోర్టు, పవర్ ప్రాజెక్టులున్నాయి. పారిశ్రామిక ప్రాంతం కావడంతో వారమంతా పనిచేసిన కార్మికులు ఈ బీచ్‌కు వచ్చి సేదతీరుతుంటారు. నెల్లూరుతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నిత్యం పర్యాటకుల రాకపోకలు జరుగుతుంటాయి. ఇప్పటికే బీచ్ లో ఉన్న రిసార్ట్స్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్, టూరిజం పార్కు ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. మహాలక్ష్మిపురం నుంచి బీచ్ కి వెళ్లే రోడ్డు దారుణంగా ఉంది. ఆ రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు అవసరమవుతాయి. నిధులు మంజూరు చేయాలని ఇప్పటికే పర్యాటక శాఖ మంత్రిని కోరాను..నేను కూడా నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. కోడూరు బీచ్ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.



## పిజిఆర్ఎస్‌లో ఉచిత భోజనం అర్జీదారుల కళ్ళలో ఆనందం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)

తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే అర్జీ దారుల కోసం జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సోమవారం భోజన ఏర్పాట్లు చేయించారు.అన్న క్యాంటీన్ లకు భోజనం సరఫరా చేసే శుభోజనం వారు కలెక్టరేట్ వాన్లో భోజనం తీసుకు వచ్చి అర్జీదారులకు వడ్డించారు. అన్నం,కూర,పప్పు,పెరుగు ,స్వీట్ తో అర్జీ దారులు తృప్తిగా భోజనం చేసారు. ఇప్పటికే వచ్చె ఆర్జీదారులకు తాగునీరు,వైద్య సదుపాయం, అందు బాటులో ఉంచారు.నేడు మరో అడుగు ముందుకు వేసి భోజనం ఏర్పాటు చేసారు. పేద ,ధనిక భేదం లేకుండా అందరూ తృప్తిగా భోజనం చేసారు. ప్రతి వారం దాదాపు 400-500 మంది వరకు వారి వారి సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు వస్తుంటారు. ఒక్కొక్కరిది ఒక్కో సమస్య. అది భూమి సంబంధం కావచ్చు, కుటుంబ సమస్యలు కావచ్చు, ఎవరూ ఆదరించడం లేదనే వృద్ధులు కావచ్చు, ఆర్థిక సమస్యలతో భాధపడుతూ ఏదైనా ఆసరా ఇవ్వండయ్యా అని మరొకరు.. ఇలా జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు తీరుస్తారనే కొండంత ఆశ తో ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు పేదలు వస్తుంటారు. రానూ పోను బస్ చార్జీలు, ఇతర ఖర్చులు భరిస్తూ, మరలా భోజనానికి ఖర్చు ఎందుకని కడుపు మాడ్చుకుని వెళ్లే వారు కొందరు, అటువంటి వారి కష్టాన్ని గుర్తించిన జిల్లా యంత్రాంగం ఈ సోమవారం అర్జీదారుల సౌకర్యార్థం మంచి భోజనాన్ని తయారు చేయించారు. కలెక్టర్‌కు అర్జీ ఇచ్చి బయటకు రాగానే ఉచిత భోజనం వడ్డించడంతో అర్జీదారుల ఆనందానికి అవధులు లేవు. ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు తమ సమస్యలను సావధానం గా ఆలకించి, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా, మంచి భోజనం పెట్టి కడుపు నింపారని పేదవాని ఆకలిని గుర్తించిన మనసున్న ప్రభుత్వం అంటూ వారు అనుకోవడం జరిగింది.

## 12న 'యువత పోరు' విజయవంతం చేద్దాం

**కూటమి ప్రభుత్వంలో దగాపడ్డ విద్యార్థులు, నిరుద్యోగులు, ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలి**
**నిరుద్యోగ యువతకు రూ.3,000 భృతి చెల్లించాలి**
**కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలి**
**యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు**






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం , మార్చి 10)

కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు ఈనెల 12న (బుధవారం) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువత పోరు'కు సిద్ధంగా ఉండాలని అన్నా రాంబాబు గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, నిరుద్యోగభృతి, మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 12వ తేదీన ఒంగోలులో ర్యాలీ కొనసాగుతుందన్నారు. ర్యాలీ కలెక్టరేట్ వరకు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ రాష్ట్ర మైనార్టీ చైర్మన్, ఏ వన్ గ్లోబల్ కళాశాల అధినేత షంషేర్ అలీబేగ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న హనుమారెడ్డి, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, జెడ్పిటిసి బాపన్ రెడ్డి. అంజమ్మ శ్రీనివాసులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమర్రి శ్రీనివాసరెడ్డి. తర్లపాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు. మాజీ ఎంపీపీ చెంచి రెడ్డి. నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రి భాయి పూలే



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, ఉద్యమ శీలి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి భాయి పూలే 128వ జయంతి కార్యక్రమం సందర్భంగా ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప గ్రంథ పాలకురాలు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహారాష్ట్రలో జ్యోతిబా పూలేతోకలిసి, భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమెను భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలు. కులం, లింగం ఆధారంగా ప్రజలపై వివక్ష ,అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి ఆమె కృషి చేశారు. ఆమె, ఆమె భర్త భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. 1848లో పూణేలో భిడేవాడలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. 1897లో నలసోపారా చుట్టుపక్కల ప్రాంతంలో ప్రపంచవ్యాప్తంగా మూడవ మహమ్మారి బుబోనిక్ ప్లేగు బారిన పడిన వారికి చికిత్స చేయడానికి సావిత్రిబాయి మరియు ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ క్లినిక్ పూణే శివార్లలో, ఇన్ఫెక్షన్ లేని ప్రాంతంలో స్థాపించబడింది. ముంధ్వా వెలుపల ఉన్న మహర్ స్థావరంలో బాబాజీ గైక్వాడ్ కొడుకుకు ప్లేగు వ్యాధి సోకిందని తెలుసుకున్న సావిత్రిబాయి పూలే అతని పక్కనే ఉండి అతనిని తన వీపుపై ఆసుపత్రికి తీసుకెళ్ళారు. సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధి బారిన పడి 1897 మార్చి 10న మరణించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె సంపూర్ణమ్మ, పి ఇమ్మానుయేలు, యస్ అనిల్ బాబు, కార్యాలయ సిబ్బంది టి కృష్ణ వేణి, వై మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉగాది కవి సమ్మేళనం నిర్వహించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

తెలుగు భాషకి, తెలుగు సంస్కృతికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న తరుణంలో ప్రకాశం జిల్లా యంత్రాంగం 30వ తేదీ, విశ్వా వసు తెలుగు నామ సంవత్సర సందర్భంగా జిల్లా స్థాయి కవి సమ్మేళనం నిర్వహించాలని సాహితీవేత్త నెమ్మాని సీతారామమూర్తి సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గతంలో జిల్లా స్థాయి ఉగాది పురస్కారాలు కూడా ఉండేవని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. దీనివల్ల నేటి తరానికి తెలుగు భాష పట్ల మమకారము మక్కువ ఏర్పడుతుందన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

## ద్రావిడ దేశం కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి ఒంగోలు రామనగర్లో ఘనంగా జరిగింది. తొలుత సావిత్రిబాయి పూలే విగ్రహానికి ద్రావిడ దేశం అధ్యక్షుడు కృష్ణారావు పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. కృష్ణారావు ప్రసంగిస్తూ మహిళలు వివక్షను ఎదుర్కొంటున్న ఆ కాలంలో తొలిసారిగా బడుగు, బలహీన వర్గాల వారికి విద్యాభ్యాసం నేర్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక న్యాయానికి మహిళల ఆశయాల అభివృద్ధికి అనేక సేవలు చేశారని ముఖ్యంగా 1897లో సంభవించిన ప్లేగు వ్యాధిగ్రస్తులకు స్వయంగా తన సేవలను అందిస్తూ ఆ వ్యాధి సోకి ఆమె అమరులయ్యారని అటువంటి సంఘ సేవకురాలు చేసిన సేవలు సిరస్మరణీయమని కృష్ణారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా చిరంజీవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, యాదవ జేఏసీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, యాదవ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షుడు మల్లెబోయిన రాజు యాదవ్, సాదం నరసింహారావు, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి ఉత్సవంపై దాడిని ఖండిస్తున్నాం

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

రాయచోటిలో వీరభద్ర స్వామి ఉత్సవం, హిందులపై ,హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఒంగోలు పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్ర స్వామి ఉత్సవంపై అక్కడి దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.హిందూ ఆలయాలు హిందూ మహిళలే లక్ష్యంగా రాష్ట్రంలో దాడులు జరుగుతున్నాయి అని మండిపడ్డారు,రాయచోటిలో ప్రశాంత వాతావరణంలో వీరభద్ర స్వామి ఉత్సవం జరుగుతున్న తరుణంలో జరిగిన దాడిని అక్కడి పోలీసులు అదుపు చేయకుండా తిరిగి మళ్ళీ హిందులపైనే అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. దాడిలో అత్యుత్సాహం ప్రదర్శించిన సీఐ నరసింహా రెడ్డి,రాయచోటి అర్బన్ ఏస్ఐ ను వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. సనాతన ధర్మమే ప్రపంచ శాంతికి ఏకైక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ దక్షణ ప్రాంత పరివార్ సంఘటన్ సీతారామయ్య,బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసరావు,ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్త యెగయ్య యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమనూరి కళ్యాణ్ చక్రవర్తి, డి. శివాజీ, దనిశెట్టి రాము, దామోదర్, విజయరావూ, రమాదేవితోపాటు విశ్వ హిందూ పరిషత్ సభ్యులు హిందూ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బండారు రామారావు విగ్రహ ప్రాంగణం అన్యాక్రాంతమైంది

## వెంటనే తొలగించాలి

## ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌కు బండారు రామారావు శ్రీరామ నాట్యమండలి వ్యవస్థాపక బృందం వినతి పత్రం అందజేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 10)

స్వర్గీయ బండారు రామారావు శ్రీరామ నాట్యమండలి వ్యవస్థాపక బృందం అధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అధ్యక్షతన ఒంగోలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌ని కలిసి స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్లో గల బండారు రామారావు విగ్రహ ప్రాంగణం అన్యాక్రాంతమైందని, వాటిని తొలగించాలని కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. 1982లో అప్పటి నుంచి మున్సిపల్ చైర్మన్ రెండు సెంట్లు భూమిని కేటాయించి విగ్రహం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, స్వర్గీయ కీర్తిశేషులు బండారు రామారావు విగ్రహ దాత స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే వేమా ఎల్లయ్య తర్వాత ఏర్పాటు చేశామన్నారు. విగ్రహం చుట్టుపక్కల షాపులు వెలసి ఉన్నాయని వాటిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వీరి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌ని కలిసిన వారిలో శ్రీరామ నాట్యమండలి ఉపాధ్యక్షులు వేమా శ్రీనివాసరావు, కండే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యాదాల రాజశేఖర్, యు ప్రభుదాసు, మల్లికార్జున, పాలేటి కోటేశ్వరరావు, గడ్డం కృష్ణయ్య, బత్తుల శేషయ్య, తదితరులు పాల్గొన్నారు. త్వరలో స్వర్గీయ బండార్ రామారావు కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని శ్రీరామ నాట్యమండలి సభ్యులు తెలిపారు.



# గర్భిణులకు అన్ని ఆరోగ్య సేవలు అందుతున్నాయా?

## వైద్యాధికారి చైతన్య



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 10)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం గర్భవతులకు వైద్య ఆరోగ్య సిబ్బంది నుంచి అన్ని ఆరోగ్య సేవలు అందుతున్నాయా అంటూ గర్భిణులను సోమవారం డాక్టర్ అడిగి తెలుసుకొన్నారు. దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం కింద గర్భవతులను డాక్టర్ చైతన్య పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన గర్భం దాల్చినప్పటి నుండి కాన్పు సమయం వరకు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు అవసరమైన ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. రక్తహీనత గల వారికి ఐరన్ శుక్రోజ్ అందించడంతోపాటు, పలు ఆహార పదార్థాలతో రక్త పరిపుష్టి పొందేందుకు ఆకు కూరలు, పండ్లు వంటివి విధిగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఐరన్ మాత్రలు క్రమ పద్ధతిలో వాడుకోవాలని పేర్కొన్నారు. ప్రసవం వరకు ఉచిత పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. హాజరైన గర్భిణీలకు హెచ్ బి, బిపి, షుగర్, హెచ్ బి ఎస్ ఏజ్, వి డి ఆర్ ఎల్, వంటి పరీక్షలు నిర్వహించారు. ప్రసవం సమయం లో 108 వాహనం సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు అయ్యేట్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సంబంధమైన సలహాల కోసం అందుబాటులో ఉన్న ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలను సంప్రదించాలని తెలియజేశారు.

# మహిళలకు విద్య ఆవశ్యకత తెలిపిన సావిత్రిబాయి పూలే

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 10)

బాల్య వివాహాలు, సతీసహగమనం నిర్మూలించడంలో, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించటంతో పాటు మహిళలు విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే తెలియజేసినట్లు జిల్లా ఇన్ చార్జీ వేములపాటి అజయ్ తెలిపారు. ఆమె వర్ధంతి సందర్భంగా జిల్లా ఇన్ చార్జీ వేములపాటి అజయ్ సూచనలతో జనసేన పార్టీ తరపున నెల్లూరు సిటీ మిని బైపాస్ నందు గల దంపతుల విగ్రహానికి మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని రాజ్యమేలుతున్న ఆ రోజుల్లో అనేక సంస్కరణలను అమలుపరిచిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే బాల్య వివాహాలు నిర్మూలించడంలో సతీసహగమనం, నిర్మూలించటంలో, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించటంతో పాటు మహిళలు విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేసి ఉపాధ్యాయునిగా మారి అనేకమందికి మహిళలకు విద్యను అందించారు. మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం వివేకమంతమవుతుందని ఆమె సమాజానికి తెలియజేశారు. ఇదే విషయాన్ని జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ ఇంటిల్లిపాది చక్కగా సర్దిపెట్టగల మహిళలు రాజకీయాల్లోకి రావాలని పలుమార్లు తెలియజేశారు. స్త్రీ సాధికారతం కోసం, రాజకీయ ప్రవేశం కోసం మహిళలు ఒంటరిగా భావించవద్దు వారి కుటుంబ సభ్యులతో పాటు జనసేన నాయకులు, వీర మహిళలు తోడుగా ఉండాలని మరొక్కసారి తెలియజేస్తూ సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిస్తామని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల సతీమణి విజయలక్ష్మీ గునుకుల, వీర మహిళలు ప్రవల్లిక, శాంభవి, జిల్లా కార్యదర్శి ప్రశాంత్‌తో యాసిన్, వెంకీ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు. ప్రెసిడెంట్ గా ఆంధ్ర కేసరి ప్రకాశం ప్యానల్ ఈదుపల్లి గురునాథం 146 ఓట్ల మెజారిటీతో గెలిచారు. వైస్ ప్రెసిడెంట్ గా రామ్‌రెడ్డి నితిన్ రాజ్ రెడ్డి 80 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సెక్రెటరీగా కోడూరి రాధాకృష్ణ 106 ఓట్లతో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీగా తోట బాబ్జి 92 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆరిగ వీర ప్రతాప్ 179 ఓట్ల మెజారిటీతో ట్రెజరర్ గా గెలుపొందారు.



